
# దత్తాత్రేయ సంక్షిప్త చరిత్ర



ముందుగా మా తల్లిదండ్రులు అయిన
సద్గురు శ్రీ J. V. సుబ్బయ్య గారు,సీతా లక్ష్మి
పుణ్య దంపతులకు నమస్కరిస్తూ.

సమయం తక్కువగా ఉండి దత్త క్షేత్రాలకు వెళ్లే భక్తులకు దత్త సంక్షిప్త చరిత్ర పారాయణ కు ఎంతో అనుకూలంగా ఉంటుంది.ఈ సంక్షిప్త గురు చరిత్ర ను గురు బంధువులు తప్పక పారాయణ చేస్తారని భావిస్తూ, దత్త అవతారాలు అయిన మహాత్ముల ఆశీస్సులు మనకు లభించాలి అని ప్రార్థిస్తూ

దత్తాత్రేయ గురు బంధువుల కు చిన్న చిరు కనుక..దత్తత్రేయ జయంతి సందర్భంగా తప్పక పారాయణ చేస్తారని భావిస్తూ.

పద్మజ ప్రసాద్ బేతనభోట్ల.

రాజ్యలక్ష్మి శ్రీనివాస్ బొడ్డుపల్లి.

జై గురు దేవ దత్త...🙏

# దత్తాత్రేయ స్వామి చరిత్ర

దత్తాత్రేయం శివం శాంతం

ఇంద్రనీలనిభం ప్రభుమ్!

ఆత్మా మాయారతం దేవం

అవధూతం దిగంబరం!

భస్మో ధూళిత సర్వాంగం జటా జూట ధరమ్ విభుం!!

చతుర్బాహుం ఉదారాంగం

ప్రఫల్ల కమలేక్షణం!!

దత్తాత్రేయుల గురించి చరిత్ర తీసుకుంటే రెండు భాగాలుగా విభజించవచ్చు. కలియుగ పూర్వం,కలియుగం తర్వాత.

**కలియుగ పూర్వం స్వామి జీవిత చరిత్ర:**

దత్తాత్రేయ స్వామి గురించి మనకు భవిష్య పురాణం,శాండిల్యోపనిషత్తు, దత్తోపనిషత్తు,అవధూతోపనిషత్తు,శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి వారి రచనల ద్వారా దత్తాత్రేయ చరిత్ర తెలుస్తుంది. వారి జీవిత దివ్యచరిత్ర రాయాలి అంటే దత్తాత్రేయుడు మాత్రమే రాయగలరు. తెలుపగలరు.

ఈ విశ్వంలో ప్రతి అణువుకు శక్తి ఇచ్చేది దత్తుడే. ఎవరైతే వారి కొరకు తపన పడతారో వారికి దత్తాత్రేయులు తనకు తాను దత్తం అవుతారు. బ్రహ్మ,విష్ణు,మహేశ్వరుడి రూపమే దత్తాత్రేయుడు. అత్రి అనసూయ పుత్రులు. అత్రి అనగా అ+త్రి అంటే త్రిగుణాలకు అతీతులై, త్రిపురములను (3 గ్రంథులను) సొంతం చేసుకొని, అనసూయ (అసూయను జయించినది)లాంటి వారికి దత్తుడు తనకు తాను దత్తం అవుతారు. అత్రి తత్వం,అనసూయ తత్వం జయించిన వారికి దత్తాత్రేయ స్వామి తనకు తానుగా దత్తం అవుతారు.

అదే దత్త రహస్య సాధన. ఇలా దత్తాత్రేయులు ఎవరికి దత్తం అయినారో వారు అందరూ సద్గురువులే. అందుకే దత్తాత్రేయ స్వామి విశ్వ గురువు,అది గురువు,లోక గురువు. వారి నుంచే సమస్త ఆధ్యాత్మిక సాధనా రహస్యం చెప్పబడినది. భక్తి,జ్ఞాన,యోగ,కర్మ మార్గాలు, నవ విధ భక్తుల ఆరాధనకు మూలం వారే. అందుకే వారు అది గురువులు.

కలియుగం ముందు దత్తాత్రేయ స్వామి వి షోడశ దత్తాత్రేయ అవతారాలు.

అత్రి మహర్షి ఋక్ష పర్వతం పై తీవ్ర తపస్సు చేయగా షోడశ అవతారాలలో మొదటి అవతారం "యోగిరాజు" గా కార్తీక శుద్ధ పౌర్ణమి రోజు అవతరించారు. రెండవ అవతారంగా కార్తీక బహుళ పాడ్యమి రోజు "అత్రి వరదుడు" గా అవతరించారు. మూడవ అవతారం గా మార్గశిర శుద్ద పౌర్ణమి రోజు, మృగశిర నక్షత్రంలో (దత్త జయంతి)రోజు జన్మించారు. నాల్గవ అవతారంగా కాలాగ్ని శమనుడిగా జన్మించారు. 3వ అవతారం కు 4వ అవతారం కు 9 రోజుల మాత్రమే తేడా ఉంది. 3వ అవతారంలో అనసూయమాతకు 16 సంవత్సరాల బాలుని రూపంలో బయటకు వచ్చారు. అనసూయ మాత బాలుని చూసి తృప్తి చెందక తనకు మానవ శిశువు లాగా తొమ్మిది నెలలు గర్భంలో ఉండి, పసివాని రూపంలో జన్మించమని కోరింది.

దత్తాత్రేయ స్వామి ఆమెను కరుణించి, ఒక్కరోజు ఒక్కో మాసంగా చిన్న బాలుని రూపంలో జన్మించారు. అందుకే 9వ సంఖ్య దత్తాత్రేయ పరాశక్తిగా ఉంది.

దత్తాత్రేయ స్వామి దయాసముద్రుడు, భక్తులను నిరంతరం రక్షించే సనాతన శాశ్వతానంద రూపమైన దత్తాత్రేయులు, భక్తులను రక్షించుట కోసం ఎన్నో అవతారాలను స్వీకరించారు. బ్రహ్మ వేదాలను మరచిపోయి స్వామిని ఆశ్రయించగా వేదదానం చేశాడు. ఎంతోమంది మంది ఉత్తమ సాధకులకు ఆయన స్వయంగా సాక్షాత్కరించి తత్త్వ బోధ చేసి మోక్షం ప్రసాదిస్తాడు. స్మరించినంతనే సంతుష్టి చెందే దత్త స్వామిని పూజ, ధ్యానం, స్తోత్రాలు చదవడం, నామ సంకీర్తనతో ఉపాసించేవారికి ఇహ లోకంలో శాంతి సౌఖ్యాలు, చివరిలో శాశ్వతమైన, అద్వితీయమైన ఆనందం సులభంగా దత్త స్వామి అనుగ్రహం వలన లభిస్తాయి. ఎప్పటికప్పుడు భక్తులను ఉద్ధరించుటకు అనేక అవతారాలు స్వీకరించే సచ్చిదానంద రూపమైన స్వామి నామం కలిపాపాలను హరించి, పుణ్యాలను సమకూర్చి భక్తులకు ఇహపరాలు రెండు ప్రసాదించకలదు.

దత్త సాంప్రదాయాలు :- నాథ, మహానుభావ,వరకారి, సమర్ధ,అతీత, ఆనంద,భైరవ,అఖడ ఇలా ఎన్నో ఉన్నాయి.

# దత్త నామాలు

1. ఓం ద్రాం వరదాయనమః
2. ఓం ద్రాం కార్తవీర్యాది రాజరాజ్య ప్రదాయ నమః
3. ఓం ద్రాం అనఘాయనమః
4. ఓం ద్రాం విశ్వశ్లాఘ్యాయ నమః
5. ఓం ద్రాం మితాచారాయనమః
6: ఓంద్రాం దత్తాత్రేయాయనమః
7. ఓం ద్రాం మునీశ్వరాయనమః
8. ఓం ద్రాం పరాశక్తి పదాశ్లిష్టాయనమ:
9 ఓం ద్రాం యోగానందాయ నమః
10. ఓం ద్రాం సదోన్మదాయనమః
11. ఓం ద్రాం సమస్త వైరితేజోహృతే నమః
12. ఓం ద్రాం పరమామృత సాగరాయ నమః
13.ఓం ద్రాం అనసూయా గర్భరత్నాయనమః
14. ఓం ద్రాం భోగమోక్ష సుఖప్రదాయనమః
15.ఓం ద్రాం శ్రీపాద శ్రీవల్లభాయయనమః
16. ఓం ద్రాం శ్రీనృసింహ సరస్వతీ స్వామి పాదుకాభ్యాం నమః

**షోడశ అవతారాల వెనుక రహస్యం**

భక్తవత్సలుడైన దత్త స్వామి విభిన్న స్థలాలలో, విభిన్న సమయాలలో, విభిన్న అవతారలలో, వేరు వేరు సాధకులకు అనుగ్రహించిన సాక్షాత్కారాలే ఈ షోడశ అవతారాలు.

**1.యోగిరాజ్** - దత్తాత్రేయుడు సర్వ దేవతా స్వరూపం, సర్వ మంత్ర స్వరూపం.

**2.అత్రి వరద** - దత్తాత్రేయుడు భక్త వరదుడు.

**3.దత్తాత్రేయుడు** - భక్తులకు దత్తం అవుతాడు

**4.కాలాగ్ని శమన** - ధ్యాన యోగ సిద్ధి పొందిన వారికి కుమారుడిగా జన్మిస్తారు

**5.యోగిజన వల్లభ** - యోగిజనుల సాధనను క్రమబద్ధం చేసి, సిద్ధింపజేస్తారు.

**6.లీలా విశ్వంభర** - భక్తులను కంటికి రెప్పలా కాపాడి,వాళ్ల సాధన లో సహాయం చేస్తారు.

**7.సిద్ధిరాజు** -అంతవరకు ఉన్న యోగ పద్ధతి మార్చి,అపూర్వసులభ పద్ధతిన ఆత్మ సిద్ధి ప్రసాదిస్తాడు

**8.జ్ఞాన సాగర** - భక్తులలో యోగాన్ని జ్ఞానయోగ సాధనగా మారుస్తారు.

**9.విశ్వంభరావధూత** - భక్తిని యోగ సాధనగా మార్చుకోవాలలో చెప్తారు.

**10.మాయా ముక్తావధూత** - భక్తుల హృదయాన్ని పరీక్షించి అనుగ్రహిం డానికి వచ్చిన అవతారం.

**11.మాయా యుక్తా వధూత** - భక్తులను మరింత మోహపర వశులను చేసి పరిక్షిస్తారు.

**12.అది గురువు** - యోగ్యత సంపాదించిన వారికి జ్ఞానం ప్రసాదిస్తాడు.

**13.శివరూప** - సగుణారాధన చేసే భక్తులకు ఆ సాధనలో దైవ సాయుజ్యాన్ని ప్రసాధిస్తారు.

**14.దేవ దేవ్** - యోగమార్గం లో వెళ్లే ఆత్మ భక్తులకు ఆత్మపదం అనుగ్రహిస్తారు.

**15.దిగంబర** - భక్తుల సాధనా మార్గాలను జ్ఞాన, యోగ,వైరాగ్యము గా తీర్చి దిద్దుతారు.

**16.శ్రీ కృష్ణ శ్యామకమల నయన** - ఈ  అవతారం సర్వ దేవతా

స్వరూపం తానే అని,తెలుపుతుంది.

దత్తాత్రేయ స్వామి ప్రకృతి నుంచి 24 మంది గురువుల నుంచి జ్ఞానం  తెలుసుకున్నానని తెలియజేశారు. దత్తాత్రేయ స్వామి స్వయంగా త్రిపురా రహస్యం, జీవన్ముక్త గీత,గురు గీత అనే అనేక గ్రాంధాలు రచించారు. బ్రహ్మ విద్య,శ్రీ విద్య,యోగ విద్యను అందించి విశ్వ గురువు అయ్యారు.

గురు బ్రహ గురు విష్ణు:
గురుర్దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవేనమః॥

దత్తుడు (బ్రహ్మకు దత్తోపనిషత్తు,మంత్ర శాస్త్రం),పరశురాముడుకి (శ్రీ విద్య),వశిష్ఠ మహర్షికి యోగ విద్య, ప్రహ్లాదునికి (ఆధ్యాత్మిక విద్య), కార్తవీర్యార్జానుడుకి (ఆత్మ విద్య),అలర్కుడుకి (యోగ విద్య),ఆయువు,యదువు,పింగ ళనాగుడు, శ్రాద్ధ దేవుడులకు అనేక ఆధ్యాత్మిక రహస్యాలు బోధించారు.
ఈ ప్రపంచంలో ఇప్పుడు దొరుకుతున్న అన్ని విద్యలకు దత్తాత్రేయ స్వామియే మూలం. సర్వ జీవులను ఉద్ధరించడమే తన అవతారకార్యం, దత్తునిది చతుర్యు గవతారం అని చక్రధరుడు తెలిపారు.మేరు పర్వతానికి అవతల దక్షిణ దేశంలో ఖేచరీ ముద్రలో కూర్చొని, నిరాకారుడై,ధ్యానంలో ఘాఢ నిమగ్నమై బ్రహ్మానందంలో వున్న దత్తస్వామి,తన దేహంపై గాని,వస్త్రం పై కానీ ఆసక్తి లేదు. గోదావరి,కృష్ణా, నర్మదా, గంగ తీరాలలో ఆర్తులకు  జ్ఞానము ప్రసాదిస్తాడు. దత్తాత్రేయ స్వామి వారి సుఖాలను భక్తులకు ఇస్తూ,వారి కష్టాలను తాను అనుభవిస్తారు అని తెలిపారు.
తనను ఆశ్రయించిన వారికి ఐహిక సుఖాలతో పాటు, మోక్షం కూడా ప్రసాదిస్తారు.దత్త ప్రభువుకు అన్ని లోకాలలోను వందనాలు,భిక్ష స్వీకరిస్తారు. వారి చుట్టూ తేజోమయ కాంతి పుంజం ఉంటుంది.
దిగంబరుడు, సిద్ధ సనాతనుడు,త్రిమూర్తి అవతారం

**శ్రీ దత్తాత్రేయుల వారి నిత్య కార్యక్రమం**

1.నిద్ర- మహుర్ ఘుడ్(మాతా పురం)200 కి .మీ నాగపూర్ నుంచి

2.నివాసం - సహ్యాద్రి కొండలు..

3.స్నానం-కాశిలోని గంగలో

4.ఆచమనం - కురుక్షేత్రం

5.భస్మధారణ-దూత్ పాపేశ్వర్(మహారాష్ట్ర)

6. సంధ్యా వందనం- కర్ణాటక

7.మధ్యాణిక - గణగాపూర్

8.భిక్ష - కొల్హాపూర్(కరవీరపురం),

9 తిలకధారణ-పండరిపూర్

10. భిక్ష స్వీకరించినది తినేది- పంచాలీశ్వర్(పుణే దగ్గర)

11.మంచినీరు త్రాగేది - తుంగభద్ర

12. విశ్రాంతి-గిరినార్

13. స్తోత్రం, నామ జపము,ప్రశంసలు వినేది -బదరీనాధ్.

14.సాయంత్రం సంధ్య - పశ్చిమ తీరం.

ఈ 14 స్థలములు శ్రీ దత్తాత్రేయ క్షేత్రములు. ఇక్కడ పారాయణ, నామ జపం,ధ్యానం చేస్తే ఎన్నోరెట్లు అధిక ఫలితాలు పొందుతారు.

దయాసముద్రుడు, భక్తులను నిరంతరం రక్షించే సనాతన శాశ్వతానంద రూపమైన దత్తాత్రేయులు, భక్త రక్షించుట కోసం ఎన్నో అవతారాలను స్వీకరించారు. బ్రహ్మ వేదాలను మరచిపోయి స్వామిని ఆశ్రయించగా వేదదానం చేశాడు. ఎంతోమంది మంది ఉత్తమ సాధకులకు ఆయన స్వయంగా సాక్షాత్కరించి తత్త్వ బోధ చేసి మోక్షం ప్రసాదిస్తాడు. స్మరించినంతనే సంతుష్టి చెందే దత్త స్వామిని పూజ, ధ్యానం, స్తోత్రాలు చదవడం, నామ సంకీర్తనతో ఉపాసించేవారికి ఇహ లోకంలో శాంతి సౌఖ్యాలు, చివరిలో శాశ్వతమైన, అద్వితీయమైన ఆనందం సులభంగా దత్త స్వామి అనుగ్రహం వలన లభిస్తాయి. ఎప్పటికప్పుడు భక్తులను ఉద్ధరించుటకు అనేక అవతారాలు స్వీకరించే సచ్చిదానంద రూపమైన స్వామి నామం కలిపాపాలను హరించి, పుణ్యాలను సమకూర్చి భక్తులకు ఇహపరాలు రెండు ప్రసాదించకలదు

**కలియుగం తరువాత దత్త చరిత్ర.**

కలియుగంలో జ్ఞానేశ్వర్ మహరాజ్,తుకారాం,అది శంకరాచార్య, సమర్ధ రామదాసు స్వామి,శ్రీ విష్ణుదత్త , ఏకనాధ్,జనార్దన్ స్వామి, శ్రీ ధర స్వామి, శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి కి, ఇంకా అనేక మందికి తానే స్వయంగా జ్ఞానం ప్రసాదించారు.
విష్ణు దత్త, సుశీల దంపతులకు పిల్లలు లేని కారణంగా దత్తాత్రేయ స్వామిని ప్రార్ధించారు. స్వామి కరుణతో తానే స్వయంగా వారికి జన్మిస్తాను అనే వరం ప్రసాదించిన కారణంగా వారు తరువాత జన్మలో పిఠాపురంలో అప్పలరాజు శర్మ గా,సుమతి దేవిగా జన్మించారు.

# శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి

## <u>సంక్షిప్త జీవిత చరిత్ర</u>

బ్రహ్మ, విష్ణు,మహేశ్వరుడికి మూడు రూపాలుకలిపి అత్రి,అనసూయ దంపతులకు దత్తాత్రేయ స్వామి మార్గశిర మాసంలో బుధవారం రోజు ప్రదోష సమయంలో చిత్తా నక్షత్రంలో జన్మించి దూర్వాస శాపంతో అనేక జన్మలు ఎత్తి, శ్రీ విష్ణు దత్తుని దంపతులకు ప్రసాదించిన వరం వల్ల ఆ దంపతులు పిఠాపురంలో అప్పలరాజు, సుమతి దేవి గా జన్మించారు. ఆంధ్రప్రదేశ్ లోని పిఠాపురంలో అప్పలరాజు,సుమతి అనే పుణ్య దంపతులకు భాద్రపద శుక్ల చతుర్థి (వినాయక చవితి)నాడు చిత్తా నక్షత్రం ,తులా రాశి, సింహ లగ్నంలో జన్మించారు. ఎనిమిదవ ఏట ఉపనయనం జరిగిన తరువాత అక్కడి ప్రజలకు ప్రాయశ్చిత్త ఉపదేశం చేసి, తోబుట్టువులకు కుంటితనం, గ్రుడ్డితనం పోగొట్టి తల్లిదండ్రులకు తన యదార్ధ రూపం చూపించి వారికి 3 ప్రదక్షిణలు చేసి 16 ఏళ్ళు వచ్చే వరకు అక్కడే ఉండి పాదాచారులై ద్వారకా, కాశీ, కైలాస,మానససరోవరం,

బృదావనం,బదరీ,గోకర్ణం, శ్రీ శైలం,త్రిపురాంతకం అన్ని పుణ్య క్షేత్రాలను పునరుద్ధరణ చేసి,అనేక భక్తులను ఉద్ధరిస్తూ చివరకు కురుపురంలో అంతర్ధానం అయ్యారు.

కలియుగం లో రెండవ అవతారం:

# శ్రీ నృసింహ సరస్వతి

## సంక్షిప్త జీవిత చరిత్ర

కలియుగంలో శ్రీ దత్తాత్రేయుడి రెండవ  అవతారం. కరంజా అనే గ్రామంలో మాధవ శర్మ, అంబ అనే పుణ్య దంపతులకు జన్మించారు. జన్మించగానే ప్రణవం ఉచ్చరించారు. అసలు పేరు'' శాల గ్రామ దేవ'' తరువాత 7సంవత్సరములు మౌనంవహించి ఉపనయనం రోజు నాలుగు వేదాలు వర్ణించారు. తల్లి అనుమతితో కాశీ చేరి అక్కడ కృష్ణ సరస్వతి పాదుల వద్ద సన్యాసం స్వీకారం చేసి నృసింహ సరస్వతి అయ్యారు. మేరు పర్వతం కు ప్రదక్షిణ చేసి ఎందరినో ఉద్ధరించి శ్రీ గురుడు అయ్యారు.12 సంవత్సర ములు నర్సోబా వాడిలోఎందరినో

ఉద్ధరణ చేసి,తరువాత గంధర్వ పురం లో వున్నారు. దీపావళి రోజు ఏడు రూపాలలో భక్తుల ఇండ్లకు వెళ్లారు. అనేక లీలలు చేశారు. తరువాత శ్రీ శైలం చేరి పాతాళగంగ దాటి కదళీ వనంలో అంతర్ధానం అయ్యారు. వారు చిన్మయ రూపములో గుప్తంగా గాణ్గాపురములో వుంటానని శిష్యులకు చెప్పారు. తరువాత 300 సంవత్సరములు తపస్సు చేసి స్వామి సమర్ధగా ప్రకటం అయ్యారు.

దిగంబర దిగంబర శ్రీ పాద వల్లభ దిగంబర
దిగంబర దిగంబర శ్రీ నృసింహ యతి వర దిగంబర.

కలియుగంలో మూడవ అవతారం:

# మణిక్యప్రభుపు

## సంక్షిప్త జీవిత చరిత్ర

మనోహర్ నాయక్,బయాదేవి రామ భక్తులు. వారికి శ్రీ రామనవమి రోజు దత్తత్రేయులు స్వప్న దర్శనం ఇచ్చి వారి ఇంట పుత్రునిగా జన్మించ పోతున్నాను అని తెలిపారు. ఆ సంవత్సరం దత్త జయంతి రోజు డిసెంబర్ 22,1817 లో జన్మించారు. వీరు జీవకారుణ్యము ను బోధించారు. చిన్నప్పుడు బాగా అల్లరి చేసేవారు. కానీ గురువులు వీరి శక్తి తెలుసుకొని అడ్డు చెప్పేవారు కాదు.చిన్నప్పుడే అనేక లీలలు చేసేవారు.మత సామరస్యం బోధించారు. కొందరు వీరిని పరీక్షించడానికి వీరికి నిషిద్ధ ఆహారం సమర్పించారు. ప్రభువులు దానిపై గుడ్డ కప్పి దానిని గులాబీ పూలు,ఖర్జూర పండ్లుగా మార్చారు. అన్నింటిలో ఒకే పరమాత్మ వున్నారు,అదే సచ్చిదానంద రూపం,ఏ సంప్రదాయమును నిందించకూడదు, కానీ మన సంప్రదాయాన్ని గౌరవించడం చేయాలి అని చెప్పేవారు. మార్గశిర శుద్ధ ఏకాదశి రోజు సమాధి చెందారు.

కలియుగంలో నాలుగవ అవతారం:

# స్వామి సమర్ధ

**సంక్షిప్త జీవిత చరిత్ర**

1856 సంవత్సరం లో మొదటిసారి కనిపించారు అక్కల్ కోట గ్రామంలో. శ్రీ నృసింహ సరస్వతి స్వామి కదళీవనంలో అంతర్ధానం అయిన తరువాత స్వామి 300 సంవత్సరాలు హిమాలయాలలో సమాధి నిష్ఠలో ఉండి పోయారు. తర్వాత ఒక కట్టెలు కొట్టే వ్యక్తి గొడ్డలి వీరి తొడకు తగలటంతో మరలా అవతారకార్యం చేయాలన్న భగవత్ సంకల్పంతో వీరే అక్కల్ కోట స్వామిగా ప్రకటమైనారు. సుమారు 100 సంవత్సరాలు దేశ పర్యటన చేసి ఎందరినో యోగ మూర్తులుగా తీర్చి దిద్దిన దత్త అవతారాలలో నాలుగవ అవతారం. ప్రతి జీవి పట్ల అపార కరుణ,జాలి కలిగిఉండేవారు. భయపడకు,నేను నీ వెనుకే వున్నాను, అన్న వారి ఆశీస్సులు మనకి సదా కలగాలి .అక్కల్ కోట సమర్ధ సద్గురు మహారాజ్ కి జై.

దత్తాత్రేయ ఐదవ అవతారం:

# సాయి నాథుడు

## సంక్షిప్త జీవిత చరిత్ర

ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు. మహల్సాపతి పిలచిన 'సాయి' అన్న పేరు స్థిరపడింది. ముందటి దత్తాత్రేయ అవతారాల భోధలను సులభతరం చేసి, ఆచరణకు ప్రాముఖ్యం ఇచ్చిన దత్తావతారం. ఆధ్యాత్మికతను సులభతరం చేసి, మానవత్వానికి, మనిషి అంతర్గత శుభ్రతకు ప్రాముఖ్యం ఇచ్చి, అందరిలో, తానే ఉన్నానని, సకల దేవతా స్వరూపుడనని తెలిపారు.

ఎదో తెలియని అదృశ్యశక్తి ఈ విశ్వాన్ని కొన్ని ధర్మాలను అనుసరించి నడిపిస్తోందని నాస్తికులు కూడా  అంగీకరిస్తారు. ఆ శక్తికి ఎంతో తెలివి, సామర్ధ్యం లేకుండా ఈ విశ్వం అంతటిని క్రమబద్ధంగా నడిపించలేదు. ఈ శక్తికి చైతన్యమే మూల ధర్మం అని ,ఈ సృష్టి మూలమంతా ఆ చైతన్య రూపం అని అన్ని మతాలు అంగీకరించాయి. శ్రీ సాయి కూడా "ఏకమ్ సత్ విప్రా బహుధా వదంతి" అన్న వేద వాక్యానికి ప్రతికలై తమ సమకాలీన మహాత్ములే కాక, గత కాలపు మహాత్ములు,ముక్కోటి దేవతలు,సకల

జీవులు, తుదకు జడ పదార్థాలు కూడా తన స్వరూపము లే అని, తమకు చైతన్యం రూపానికి తేడా లేదని స్పష్టం చేశారు. గురుర్విశ్వం నచా నోస్తి అని గురుగీత కూడా ఈ భావం మరింత ధ్రువపరచింది. శ్రీ సాయి కూడా సృష్టిలో ఏ జీవిని ఆదరించిన, తనను ఆశ్రయించిన భక్తులకు లౌకిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు లకు తానే భాధ్యత వహిస్తానని వాగ్దానం చేశారు. శ్రద్ధ, సబూరి యే తన బోధ అని తెలిపారు. కొన్ని కోట్ల మందిని సన్మార్గంలో పెడుతున్న మహనీయులు. ఆధ్యాత్మిక మహాత్ముల కూటమికి సామ్రాట్ అనిఎందరో మహనీయుల ప్రశంసలు అందుకున్నారు. ఈ నాటికి పిలిస్తే పలికే దైవం.

----------------X------------X-----------X-------------